www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 16 జూన్ 2025

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని నియోజకవర్గ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. ఆదివారం ఆయన రాజవరం గ్రామంలో రూ.6.75 లక్షలతో సిసి రోడ్డు, డ్రెయినేజీ పనులు భూమి పూజ చేశారు అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే వద్దిపర్రు నీటి సంఘం పరిధిలో రాజవరం వద్ద అంకంపాలెం ఛానల్ కు రూ.9.87లక్షలతో నిర్మించనున్న రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను ఎంఎల్ఎ సత్యానందరావు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ

కార్పొరేట్ స్కూళ్లలో బాదుడు

- పెరిగిన ఫీజులు, పుస్తకాల ధరలు
- భయపడుతున్న సామాన్యులు
- చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు

పేద కుటుంబాల విద్యార్థులకు చదువు నేటికీ అందని ద్రాక్షలాగే ఉంది. చదువుకోవాలని ఉన్నా.. చదువు'కొనేంత' స్థోమత లేక విద్యకు దూరమవుతున్నారు. ఇప్పటికే అక్షరాస్యత అంతంత మాత్రంగా ఉండే పల్లెల్లోనూ కార్పొరేట్ విద్యా సంస్థలు విస్తరించడంతో పిల్లలకు చదువు'కొనలేక' తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. అహర్నిశలు కష్టపడి తమ పిల్లల్ని చదివించాలని కోరుకునే అమాయక తల్లిదండ్రులుకు ఫీజుల భారం కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. వారి అమాయకత్వమే ప్రయివేటు పాఠశాలలకు ఆయుధం అవుతోంది. జిల్లాలో 456 ప్రయివేటు పాఠశాలలు ఉన్నాయి. వీటిలో అందిన కాడికి దోచుకుంటూ చదువుకునే స్థాయి నుంచి చదువు'కొనలేని' స్థాయి కి తీసుకొస్తున్న ప్రయివేటు పాఠశాలల దోపిడీ మీద ప్రత్యేక కథనం...

ప్రజాశక్తి - రాజోలు

వేసవి సెలవులు ముగిశాయి. పాఠశాలలు పున్నప్రారంభించారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రుల గుండెల్లో రైళ్ల పరుగెడుతున్నాయి. ప్రయివేటు కార్పొరేట్ స్కూళ్లలో ఏటా పెరుగుతున్న ఫీజులు, పుస్తకాల ధరలు చూసి మధ్యతరగతి ప్రజలు భయపడుతున్నారు. బ్యాగు, యూనిఫాం, టై, బెల్టు, షూస్ వంటి వస్తువులు ధరలు కూడా ఎప్పటికప్పుడు పెరిగిపోతున్నాయి. పట్టణాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సైతం తమ పిల్లలను ప్రయివేటు పాఠశాలల్లో చదివించాలని మధ్య తరగతి కుటుంబాల్లో తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. ఏదో విధంగా కష్టపడి ఫీజులు కట్టవచ్చులే అని ప్రయివేటు స్కూల్స్ వైపు మక్కువ చూపుతున్నారు. తమ పిల్లలకు అయిదు సంవత్సరాలు.. కొందరైతే నాలుగో సంవత్సరం నిండగానే ఏ పాఠశాలలో వేయాలి? ఎక్కడ బాగుంటుంది? అక్కడ చదువు బాగా చెబుతారా? అలాగే మా అబ్బాయి లేదా అమ్మాయి పదో తరగతి పూర్తయింది తదితర విషయాలు పలువురిని ఆరా తీస్తున్నారు. అందుకు అవసరమయ్యే ఖర్చును సర్దుబాటు చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ నెల 12 న పాఠశాలలు పున్నప్రారంభం అయిన నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపై దృష్టి సారించారు.

జూన్ నెలంటే భయం...!

అనేక మధ్య తరగతి కుటుంబాల వారికి జూన్ నెల వచ్చిందంటే ఎక్కడ లేని భయం పట్టుకుంటుంది. ఈ నెలలో ఖర్చులు భారంగా మారాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా వ్యవసాయ కుటుంబాలే. ఓ పక్క వ్యవసాయ సాగు ప్రారంభం. మరో పక్క పాఠశాలలు పున్నప్రారంభం. అప్పో సప్పో చేసి తమ బిడ్డలను మంచి ప్రయివేటు పాఠశాలల్లో చదివించాలని తల్లిదండ్రులు ఆరాటపడుతుంటారు. కాగా ప్రస్తుతం ఖరీఫ్ (తొలకరి) సీజన్ ప్రారంభ వేళ వ్యవసాయ పనులకు, తమ పిల్లల స్కూలు ఫీజులు, పుస్తకాలు తదితర వస్తువులకు డబ్బులు చూసుకోవాలని తల్లిదండ్రుల్లో ఆలోచన మొదలైంది. రాజోలు, అమలాపురం, పి.గన్నవరం, కొత్తపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లోని ప్రయివేటు కార్పొరేట్ యాజమాన్యాలు పాఠశాలలు నిర్వహిస్తున్నాయి. పాఠశాల తెరిచాక సంవత్సరం ఫీజును మూడు, నాలుగు వాయిదాల్లో చెల్లించాలి. అనాదిగా దాదాపు ప్రతి మండలంలో సేవా దక్పథంతో నిర్వహిస్తున్న రెండు, మూడు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలైతే తల్లిదండ్రుల ఆర్థిక స్థితిగతులను బట్టి కొన్ని మినహాయింపులు ఇస్తున్నారు. ఎన్ని వాయిదాల్లో చెల్లించినా, ఎంత చెల్లించినా ఫరవాలేదులే.. అని చదువు చెప్పి ప్రోత్సహిస్తున్నాయి. కానీ ఇతర ప్రయివేటు, కార్పొరేట్లు పాఠశాలల యాజమాన్యాలు మాత్రం కచ్చితంగావ యాడు వాయిదాల్లో చెల్లించాలని, పుస్తకాలకు మొత్తం చెల్లించాలని చెపుతున్నాయని పలువురు తల్లిదండ్రులు తెలిపారు.

-పిల్లల చదువులతో సామాన్యులకు ఆర్థిక భారం..!

మారుతున్న కాలానికి అనుగుణంగా తమ పిల్లలు కూడా పోటీ ప్రపంచంలో ముందు ఉండాలని, అందుకు ఇంగ్లీష్ మీడియం చదువు అవసరమని భావించిన తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రయివేటు బడులకు పంపిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రయివేటు స్కూల్స్ యాజమాన్యాలు తల్లిదండ్రుల నుంచి అందిన కాడికి ఫీజుల రూపంలో డబ్బులు దండుకుంటున్నారు. అడ్మిషన్ ఫీజు దగ్గరి నుంచి మొదలు బుక్స్, యూనిఫాం, వ్యాన్ ఫీజు, టై, బెల్ట్ అంటూ అడ్డగోలుగా దోచుకుంటున్నారు. బయట మార్కెట్‌లో కొనే అవకాశం ఉన్నా.. తమ బడిలోనే బుక్స్ కొనాలి అని స్కూల్ ఫీజు మాట్లాడేటపుడు బుక్స్ ఫీజు కూడా కలిపి ఒక ప్యాకేజీ లాగా వసూలు చేస్తున్నారు. మెజారిటీ తల్లిదండ్రులు చదువుకున్న వారు కాకపోవడం వల్ల బయట మార్కెట్‌లో కొన్న పుస్తకాలు ఉపయోగపడుతాయో లేదో అన్న భయంతో అదే బడిలో పుస్తకాలు కొంటున్నారు. ఎల్‌కెజీకి ఒక్క స్కూల్ ఫీజు పదివేల వరకూ తీసుకుంటున్నారు. ఇక ఫస్ట్ క్లాస్‌కు రూ.12 వేలు, మూడవ తరగతికి రూ.20 వేల దాకా వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రయివేటు పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకూ సుమారు రూ.10 వేలు నుంచి రూ.20 వేల వరకు ఉన్నాయి. బుక్కు సుమారు రూ.2 వేలు నుంచి రూ.3 వేలు వరకూ ఉన్నాయి. అదే కార్పొరేట్ స్కూళ్లలో అయితే సుమారు రూ.28 వేలు నుంచి రూ.39 వేల వరకూ వసూలు చేస్తున్నారు. ఇక మార్కెట్లో స్టేషనరీ, రెడీమేడ్ దుస్తులు, క్లాత్ షాపులు, హాస్టల్లో ఉండే విద్యార్థులకు కావలసిన వస్తువుల షాపులు, షూ మార్టులు ఇలా కొనుగోళ్లతో సందడి నెలకొంది. నోట్‌బుక్స్ ధర రూ.20 నుంచి రూ.25 కాగా, బ్యాగులు రూ.200 నుంచి రూ.500 వరకు, షూస్ రూ.300 నుంచి రూ.600 వరకూ, రెండు జతల స్కూల్ డ్రస్‌తో పాటు ఒక వైట్ డ్రస్, ఒక టీషర్టు సుమారు రూ.4 వేలు వరకూ ఉంటున్నాయి. ఆటో లేదా ఇతర స్కూల్ బస్ ఛార్జీలు నెలకు రూ.800 నుంచి రూ.1,000 వంటి వాటితో ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు సుమారు రూ.18 వేలు నుంచి రూ.28 వేలు వరకూ, కార్పొరేట్ స్కూల్స్ విద్యార్థులకు సుమారు రూ.40 వేలు నుంచి రూ.50 వేల వరకూ ఖర్చు అవుతుందని తల్లిదండ్రులు చెబుతున్నారు. అంతంత మాత్రం ఆదాయం గల కుటుంబాలకు పిల్లల చదువులు పెను సవాల్ మారాయి. మొత్తం మీద పిల్లలు చదువుకున్నట్టు లేదని, వారికి చదువుకొన్నట్టు ఉందని పలువురు తల్లిదండ్రులు వాపోయారు.

బకాయిలు తక్షణమే చెల్లించాలి

- సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి
- 104 ఉద్యోగుల డిమాండ్
- సిఐటియు ఆధ్వర్యంలో సమావేశం

ప్రజాశక్తి - అమలాపురం

104 ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ లో 104 సర్వీసు నిర్వహణా సంస్థ అరబిందో ఇవ్వాల్సిన బకాయిలు తక్షణం చెల్లించాలని 104 ఉద్యోగులు, సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. 104 ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అమలాపురం సిఐటియు కార్యాలయం నందు ఆదివారం 104 ఉద్యోగుల జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు పలివెల చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరామ్, 104 ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పితాని త్రిమూర్తులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 104 సర్వీసు నిర్వహణా సంస్థ అరబిందో రెండు నెలలు వేతనాలు ఇవ్వకుండా ఉద్యోగులను తీవ్ర ఆర్థిక ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయి వేతనాలు, ఆర్జిత సెలవుల మొత్తం, గ్రాట్యుటీ ఇప్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 104 సర్వీసులను నిర్వహిస్తున్న భవ్య హెల్త్ సర్వీస్ ప్రయివేటు లిమిటెడ్ యాజమాన్యం కూడా ఉద్యోగులకు ప్రతీ నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలోని 104 వాహనాల్లో ఖాళీగా ఉన్న స్థానాల్లో సీనియారిటీ ప్రకారం బదిలీలు చేసి, మిగిలిన స్థానాలకు కొత్త నియామకాలు తక్షణం జరపాలన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి పాడయిపోయిన వాహనాల స్థానంలో కొత్త వాహనాలు లేదా మరమ్మతులు చేయించాలని కోరారు. భవ్య యాజమాన్యం ప్రతీ నెల అన్నీ జిల్లాలో కూడా గ్రీవెన్స్ మీటింగ్ నిర్వహించి ఉద్యోగుల సమస్యలు పరిస్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. గర్భిణీ స్త్రీలను పరీక్షలు చేస్తున్న 104 వాహనాల్లో క్షయ పరీక్షల నమూనాలు రవాణా మంచిది కాదని, ప్రభుత్వం పునరాలోచించికోని దీనిని నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓం. ప్రకాష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వనచర్ల శ్రీనివాసరావు, జిల్లాఉపాధ్యక్షులు ఎం.జగంజీవనరావు, జిల్లా నాయకులు, తదితర 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

సిఐటియు నాయకులు, 104 ఉద్యోగుల నిరసన

గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని కట్టుంగ, తాడిపూడి గ్రామాలు అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయి. ఈ గ్రామాలకు చెత్తకుప్పలు స్వాగతం పలుకు తున్నాయి. తాడిపూడి వంతెన సమీపంలో తాడిపూడి పాలెం శివారుణ చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి అలాగే కట్టుంగ గ్రామం దళిత వాడ సమీపంలో చెత్త రోడ్డు చెంతనే పేరుకుపోయింది. ఇటీవల కాలంలో వర్షాలు పడడంతో వాటి నుండి దుర్వాసన వెదజల్లుతోంది. అటుగా వెళ్లాలంటే ముక్కు మూసు కోవాల్సిందే. పంచాయతీ కార్యదర్శులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న వారు పట్టించుకున్న దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు చర్యలు చేట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తాడిపూడి పాలెం వద్ద పేరుకుపోయిన చెత్త కుప్పలు

కట్టుంగ గ్రామంలో రోడ్డు చెంతనే చెత్త

నేడు యథావిధిగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక కలెక్టరేట్లో గోదావరి భవన్ నందు ఈ నెల 16న సోమ వారం ఉదయం 10 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తారని కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్జీదారులు 1100 కాల్ సెంటర్ ద్వారా తమ ఫిర్యాదుల పరిష్కార స్థితిని తెలుసుకోవచ్చునన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే అడగ వచ్చునన్నారు. కొత్త ఫిర్యాదులు కూడా నమోదు చేయవచ్చు నన్నారు అర్జీదారుల వద్ద నుంచి వినతులను స్వీకరించి వారి యొక్క సమ స్యలను ప్రజా సమ స్యల పరిష్కార వేదిక యందు నమోదు చేస్తూ వారి సమస్యలకు పరిష్కారం తెలియ జేస్తారన్నారు. ప్రజా సౌకర్యార్థం ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక మూడు రెవెన్యూ డివిజన్ల 22 మండల కేంద్రాలు, 4 మున్సిపల్ కార్యాలయాలలో కూడా ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. అర్జీదారులు ఆయా స్థాయిల్లో తమ సమస్యలు నమోదు చేసుకొని పరిష్కారంకోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ డిసి

వెంకన్న సన్నిధిలో కలెక్టర్ దంపతులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామిని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ సతీ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారికి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు

అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

శ్రీనివాస ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి ఆదివారం కొత్తపేటకు చెందిన నేదునూరి సూర్య నారాయణ, అనంత లక్ష్మి సత్యవతి దంపతులు, కుటుంబ సభ్యులు రూ.1లక్ష ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు.

చింతాలమ్మను దర్శించుకున్న ఎంఎల్ఎ గిడ్డి

ప్రజాశక్తి -మామిడికుదురు

పాశర్లపూడి లంక గ్రామ దేవత చింతాలమ్మ అమ్మవారిని ఆదివారం పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ, నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పెను మాల లక్ష్మి, కూటమి శ్రేణులు దర్శించు కున్నారు. యాత్రికులు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. సోమవారం అమ్మవారి తీర్థం, మంగళవారం చిరుబొమ్మ మహోత్సవం నిర్వహిస్తారని ఆలయ కమిటీ తెలిపింది.

చేయూత సంస్థ సేవలు ఆదర్శనీయం

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సుభాష్

ప్రజాశక్తి - రామచంద్రపురం

చేయూత స్వచ్ఛంద సంస్థ సేవలు ఆదర్శనీయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆ సంస్థ ఆధ్వర్యంలో రామచంద్రపురంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడ చేయూత స్వచ్ఛంద సంస్థ 5 సంవత్సరాలుగా అన్నదానం, వంటి వినూత్న సేవలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆదివారం స్థానిక బలుసు కళ్యాణమండపంలో చేయూత సంస్థ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో. రక్తదాతలను ప్రోత్సహిస్తూ వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. రక్తదానం చేసిన వారికి రూ.లక్ష ఇన్సూరెన్స్ ఏర్పాటు చేసిన చేయూత టీమ్ ను ప్రశంసించారు. అన్ని దానాల్లో రక్తదానం మిన్న అని, మానవత్వానికి సరికొత్త నిర్వచనం రక్తదానం అన్నారు. రక్తదానం చేయడం ద్వారా నిండు ప్రాణాలను కాపాడవచ్చు అన్నారు. తల సేమియా బాధితుల కోసం ఇప్పటివరకు 35 వేల యూనిట్ల రక్తాన్ని సేకరించడం పట్ల చేయూత వ్యవస్థాపకులు మొండి రవికుమార్‌ను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. రక్తదానం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువకులతో కలిసి డాక్టర్ రవికుమార్ చేయూత సంస్థను 2017లో ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలతో పేదలను సేవలుఅందిస్తున్నారన్నారు. కాకినాడ, పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గర్భిణులకు, రోగుల సహాయకులకు చేయూత సంస్థ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. తల్లిదండ్రులు కోల్పోయిన వారు, ఆర్థిక స్తోమత లేని 60 మంది చిన్నారులకు ఉచిత విద్యా, వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తూ వారికి ఉద్యోగం వచ్చేవరకు బాధ్యత తీసుకోవడం ఒక గొప్ప విషయం అన్నారు. 19 మంది వికలాంగులకు షాపులు ఏర్పాటు, 58 ట్రై సైకిల్ లు, 22 వీల్ చైర్లు, 40 మందికి వినికిడి యంత్రాలు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. 48 మందికి వైద్య ఖర్చులు భరించి ఆపరేషన్‌లు చేయించి 6గురు చిన్నారులకు గుండె ఆపరేషన్‌లు బోన్ మ్యారో ఆపరేషన్ లు చేయించారన్నారు. సేవా కార్యక్రమాలకు సంబంధించి సుమారు రూ.10 కోట్లు ఇప్పటివరకు ఖర్చు చేయడం సాధారణ విషయం కాదన్నారు. చేయూత సంస్థ వ్యవస్థాపకులు మొండి రవికుమార్ మాట్లాడుతూ ఆత్మసంతప్తి కోసమే ఈ సేవా కార్యక్రమాలు టీం సభ్యుల సహకారంతోచేపడుతున్నామన్నారు. ఈనెల 17 మంత్రి సుభాష్ పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు కోల్పోయిన 20 మంది చిన్నారులను మంత్రి సుభాష్ సమక్షంలో దత్తత తీసుకుని వారికి ఉద్యోగం వచ్చే వరకు పూర్తి బాధ్యతను చేయూత సంస్థ తీసుకుంటామని ప్రకటించారు. అలాగే 40 మంది ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ఆత్మీయ స్పర్శ కార్యక్రమం ద్వారా న్యూట్రీషన్ కిట్స్ పంపిణీ మంత్రి సుభాష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుత్తుల వీరబ్రహ్మం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మేడిశెట్టి శేషారావు,శ్రీనివాస్, చొల్లంగి శ్రీధర్, వికాస రమణ, రోటరీ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ కామరాజు, కార్యదర్శి మాచారెడ్డి, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సుభాష్

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలని అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. తిరుపతిరావు డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికిరాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉన్నతాధికారులతో కమీటీల నియామకం జరిపి ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేయాలని, అందుకు తగిన నిధులు కేటాయించాలని ఆయన అన్నారు. ఆదివారంఅమలాపురం అశోక్ నగర్ ప్రెస్ క్లబ్బ లో అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పులపర్తి సురేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా సమావేశానికి తిరుపతిరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేందుకు తీసుకుంటున్న చర్యలు స్వాగతిస్తున్నామన్నారు. కాలయాపన లేకుండా కమిటీలు, ప్రత్యేక కోర్టు ఏర్పాటు త్వరితగతిన చేపట్టాలని అవసరమైన నిధులు కేటాయించాలని పునరుద్ఘాటించారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వివి నాయుడు, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా గౌరవాధ్యక్షుడు కామ్రేడ్ కె.సత్తిబాబు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. చాలా ప్రాంతాల్లో అగ్రి ఆస్తులు కబ్జాలకు గురికావడం జరిగిందని తక్షణమే వాటిని గుర్తించి స్వాధీనం చేసుకోవాలన్నారు. గత పదేళ్ల పోరాట ఫలితంగా రూ.906 కోట్ల డిపాజిట్లు చెల్లించారన్నారు. ఇంకా రూ.3400 కోట్ల బాధితులకు డిపాజిట్ ల సొమ్ము చెల్లించవలసి వుందన్నారు. బాధితులకు చెల్లించవలసిన సొమ్ము కన్నా అగ్రి ఆస్తులు విలువ నాలుగైదు రెట్లు అధికంగా వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమకు పూర్తి న్యాయం చేస్తుందనే నమ్మకం కస్టమర్స్ ఏజెంట్లుకు వుందన్నారు. ఇచ్చిన హామీలు అమలుకు పూనుకుని న్యాయం జరుపకపోతే మళ్ళీ ఉద్యమబాట పడతామన్నారు. సుమారు 22 లక్షల మంది అగ్రి బాధితులు వున్నారన్నారు. వీరి కుటుంబ సభ్యులతో కలిసి సుమారు కోటి మంది వుంటారని వీరందరినీ దృష్టిలో పెట్టుకుని సత్వర న్యాయం అందించాలని అన్నారు. అసోసియేషన్ జిల్లా కార్యదర్శి లంకేష్, కోశాధికారి శ్రీరామ్ మూర్తి, వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో బాధితులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మోహన్ బాబు, గ్రామస్తులు

శివారు ప్రాంతాలకు తాగునీరు అందించాలి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

తాగునీటి ఎద్దడిని ఎదుర్కొం టున్న పంచాయతీలలోని శివారు గ్రామాలకు కుళాయిల ద్వారా తాగునీటిని పూర్తిగా అందించాలని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ బిఎస్‌పి ఇన్‌ఛార్జ్ పొలమూరి మోహన్‌బాబు డిమాండ్ చేశారు. ఆదివారం మోహన్‌బాబు చల్లపల్లి పంచాయతీ శివారు గ్రామమైన బందరుపేటలో తాగునీటికి ఇబ్బందులను గ్రామస్తులు ద్వారా తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా మోహన్‌బాబు మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామ పంచాయితీలకు వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీరు సమస్యను పరిష్కరించాలని ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు పంచాయతీ కార్య దర్శులకు ముందుగానే లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేశారన్నారు. గ్రామాల్లో ఉన్న అనధికార కుళాయి కనెక్షన్లు, మోటార్లు తొలగించాలని నీటి చౌర్యాన్ని అరికట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.అయితే ఏ ఒక్క పంచాయతీ లోనూ ఈ ఆదేశాలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. దీంతో శివారు గ్రామాలకు చుక్కనీరు కూడా అందడం లేదన్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రాజోలు ఎంపిపి, టిడిపి మండల కమిటీల పరిశీలకులు కేతా శ్రీను అన్నారు. ఆదివారం గొల్లవిల్లిలో మండల టిడిపి నూతన కమిటీని ఆయన పరిశీలించారు. టిడిపి మండల అధ్యక్షునిగా రెండోసారి నియమితులైన అరిగెల నానాజీ, ఉపాధ్యక్షులు రాయుడు వెంకటరమణ,ప్రధాన కార్యదర్శి పండు వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులు నందుల సత్తిరాజు, యాళ్ల సత్తిబాబు, కొల్లు శ్రీనుబాబు, కార్య దర్శులు మధుర ప్రతాప్, పలచోళ్ళ నారాయణరావు, ఓలేటి తాతాజీ, కోశాధికారి దంగేటి రవీంద్రనాథ్‌లను పరిశీలకులు శ్రీను అభినందించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసి పేదలకు సంక్షేమ పథకాలు అందేటట్టు చూడాలని శ్రీను సూచించారు.

టిడిపి మండల కమిటీని అభినందిస్తున్న పరిశీలకులు శ్రీను

45 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కొత్తపేట

ఉచిత వైద్యశిబిరంలో 45 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. పెన్షనర్ల సంఘం కొత్తపేట (పూర్వ తాలూకా) ఆధ్వర్యంలో స్థానిక పెన్షనర్ భవనము నందు రాజమహేంద్రవరంలోని అకిరా కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కంటి మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఆదివారం సంఘ అధ్యక్షులు కాశీ రాజేంద్రప్రసాద్ చైతన్య ఈ శిబిరాన్ని ప్రారంభించారు ఈ వైద్య శిబిరానికి మండల నలుమూలల నుంచి వచ్చిన వారికి కేటరాక్ట్ టెస్టులను స్పెషలిస్ట్ డాక్టర్ రవి, డాక్టర్ నారాయణరావు నిర్వహించారు. 45 మందికి ఛత్వారం తదితర పరీక్షలు చేశారు. 12 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. వారికి ఆపరేషన్లు ఉచితంగా చేస్తామని తెలిపారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేసి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సర్వీస్ అందించిన డాక్టర్లను ఇబ్బందులను అధ్యక్ష కార్యదర్శులు కాశి, యేడిద సత్తిరాజు కోశాధికారి ఆర్ఎస్.బ్రహ్మం తదితరులు అభినందించారు.

కంటి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

వైసిపి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ వైసిపి పార్టీ ఆధ్వర్యంలో పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమంలో భాగంగా వెన్నుపోటు దినం పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం అమలాపురం శెట్టి బలిజి గ్రంథాలయంలో ఎంఎల్‌సి కుడుపూడి సూర్య నారాయణ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో వైసిపి కో ఆర్డినేటర్లు గొల్లపల్లి సూర్యారావు, గన్నవరపు శ్రీనివాసరావు, పిల్లి సూర్య ప్రకాష్, మాజీ ఎంఎల్ఎ పాములు రాజేశ్వరి దేవి, జడ్‌పిటిసి సభ్యుడు కుడుపూడి శ్రీనివాస్, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, వైసిపి నాయకులు జిన్నూరు బాబి, ఒంటెద్దు వెంకన్న నాయుడు, కుడిపూడి భరత భూషణ్ ,కముజు రమణ, చెల్లుబోయిన నాని తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ లో పాల్గొన్న వైసిపి నాయకులు

ఐకాన్ అవార్డు గ్రహీత అప్పారావుకు అభినందనలు

ప్రజాశక్తి - అంబాజీపేట

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐకాన్ - 2025 అవార్డు అందుకున్న ఉపాధ్యాయుడు అప్పారావుకు పలువురు ఆదివారం అభినందనలు తెలిపారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతపట్ల వెంకటాచారి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం తెలంగాణ సారస్వత పరిషత్ లో జరిగిన కార్యక్రమంలో పోలీస్ ట్రైనింగ్ కాలేజీ డిప్యూటీ కమిషనర్ మధుసూదన్ స్వామి, జ్యూరీ మెంబర్ డాక్టర్ టి.వి.అశోక్ కుమార్, సినీ దర్శకులు రేలంగి నరసింహారావు, పరిమళ, అంజనీదేవి చేతుల మీదుగా అంబాజీపేట కు చెందిన ఉపాధ్యాయుడు ఎవి.అప్పారావుకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐకాన్ - 2025 అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు అప్పారావుని డిఇఒ డాక్టర్ సలీం బాషా, పి.గన్నవరం, అమలాపురం ఎంఎల్ఎలు గిడ్డి సత్యనారాయణ, అయితాబత్తుల ఆనందరావు, డివైఇఒ రామలక్ష్మణరావు, మండల విద్యాశాఖ అధికారులు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, అమలాపురం ఎంఇఒ దుర్గాదేవి, తొండవరం హెచ్ఎం పివి.కేశవాచార్యులు, జడ్‌పిటిసి సభ్యులు బూడిద వరలక్ష్మి, ప్రముఖులు, అభినందించారు.

అవార్డు అందుకుంటున్న ఉపాధ్యాయుడు అప్పారావు

కె.గంగవరం ఎఒగా అధికారిగా మూర్తి

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం వ్యవసాయ అధికారిగా కె.సద్గురు మూర్తి నియమితులయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన బలుసు రవి కపిలేశ్వరపురం మండలానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మూర్తి గండేపల్లి మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు.



కెమెరా స్విచ్ ఆన్ చేస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

కపిలేశ్వరపురంలో కథాకళి సినిమా చిత్రీకరణ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మన్యత ప్రొడక్షన్ బ్యానర్ లో కలిదిండి రవికిరణ్, ప్రొడ్యూసర్‌గా ప్రసన్న కుమార్ నాని డైరెక్ట్ చేస్తున్న కథాకళి మూవీ చిత్రీకరణను ఆదివారం మండల కేంద్రమైన కపిలేశ్వరపురం గ్రామంలో మొదలుపెట్టారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని కెమెరా స్విచ్ ఆన్ చేసి మూవీ చిత్రీకరణను ప్రారంభించారు కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బలవరెడ్డి సత్తిబాబు, సర్పంచ్ సాక శ్రీనివాస్, గ్రామపార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ ఎంపిపి నెక్కంటి రాంజి, గుండు తాతరాజు, శెట్టి రవి, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

బిడ్డలతో వివాహిత అదృశ్యం

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం మండలం, పేరూరు గ్రామం, దూడల వారి వీధికి చెందిన చవ్వాకుల భార్య హారతి, ఆమె కుమార్తె నందన, కుమారుడు అయాన్ భార్గవ్ అదృశ్యమైనట్లు పట్టణ పోలీస్‌లకు ఆమె భర్త చవ్వాకుల నగేష్ ఆదివారం ఫిర్యాదు చేశారు. శనివారం మధ్యాహ్నం పేరూరు ఇంటి నుండి బయలుదేరిన హారతి మామిడికుదురు మండలం లూటుకుర్రు గ్రామం తన పుట్టింటికి వెళ్తున్నామని చెప్పి సాయంత్రానికి కుడా ఇంటికి చేరలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా వారి ఆచూకీ దొరకపోవడంతో అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ లో భర్త నగేష్ ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి పట్టణ సీఐ వీరబాబు దర్యాప్తు ప్రారంభించడంతో ఆమె వేసుకుని వెళ్లిన ఎలక్ట్రికల్ స్కూటీని అమలాపురం బస్టాండ్ వద్ద గుర్తించారు. వారి ఆచూకీ తెలిసిన వెంటనే అమలాపురం పట్టణ పోలీస్ స్టేషన్ 08856 231033, సిఐ 9440796561, ఎస్ఐ 7981166996 నంబర్లకి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సిఐ కోరారు.

ఇద్దరిపై బైండోవర్ కేసులు

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని ఇద్దరు వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు సిఐ వైఆర్‌కె. శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగ్గంపేట మండలం రామవరంకు చెందిన వివిఎస్.బాబు, జె.తిమ్మాపురం గ్రామానికి చెందిన ఎ.ఏసులపై బైండోవర్ కేసులు పెట్టామన్నారు. ఎవరైనా కోడి పందేల నిర్వహణ చేసేవారిపైనా, స్థల యజమానులపైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎప్పటికప్పుడు డ్రోన్ కెమెరాతో పరిశీలించనున్నట్లు తెలిపారు.

ఆటో బోల్తా ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక రైల్వే ఓవర్ బ్రిడ్జిపై ఆటో తిరగబడి ఇద్దరు గాయపడిన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. మురారీ గ్రామం నుంచి సామర్లకోట మండలం పనసపాడు వెళుతుండగా స్థానిక రైల్వే ఓవర్ బ్రిడ్జి వచ్చేసరికి ఆటో ఒక్కసారిగా తిరగబడడంతో ఇద్దరికీ గాయాలు అయ్యాయి. స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగరావు, సిబ్బంది హుటాహుటిన సంఘటనా ప్రాంతానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారు పనసపాడు గ్రామానికి చెందిన వారీగా సమాచారం.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక పాత పోస్ట్ ఆఫీస్ వీధిలో ఆదివారం ఎస్ఐ వి.మౌనిక ఆధ్వర్యంలో పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురిని అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.5,100 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మౌనిక తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

రొడ్డా భవాని మృతిపై విచారణ చేపట్టనున్న ఎస్‌టి కమిషన్

ప్రజాశక్తి - అమలాపురం

ఉప్పలగుప్తం ఎంపిపి భర్త, వైసిపి నాయకుడు దంగేటి రాంబాబు వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి రొడ్డా భవాని కేసును జాతీయ ఎస్‌టి కమిషన్ విచారణ చేపట్టనుంది. ఈ కేసుపై ఈనెల 17న జాతీయ ఎస్‌టి కమిషన్ విచారణ నిమిత్తం సాక్షులను ఢిల్లీ కి రావాలని కోరింది. ఉప్పలగుప్తం చల్లపల్లి పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్విహిస్తున్న రొడ్డా భవాని పై అప్పట్లో అధికారం లో ఉన్న వైసిపి ఎంపిపి అచ్యుతాజానకిరామ్ గెలుపొందారు. కానీ ఆమె భర్త దంగేటి రాంబాబు పంచాయతీలో పెత్తనం చలాయించడం తాను చెప్పినట్టు వినాలి అని అంటూ దంగేటి రాంబాబు ఆజ్ఞపించడం ఆలా చెయ్యని పక్షంలో చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి రొడ్డా భవాని విధులకు ఆటంకం కలిగిస్తూ కులం పేరు తో వేధింపులు గురి చేసేవారు. ఈ క్రమం లో 2022 జూలై 7న ఉప్పలగుప్తం ఎంపిపి అచ్యుతా జానకిరామ్ భర్త వైసిపి నాయకుడు దంగేటి రాంబాబు వేధింపులు తాళలేక చల్లపల్లి పంచాయతీ కార్యదర్శి, ఎస్‌టి మహిళ రొడ్డా భవాని (ఎమ్ఎస్‌సి గోల్డ్ మెడలిస్ట్) ఆత్మ హత్య చేసుకుంది. గత ప్రభుత్వం అండతో కేసు నుంచి దంగేటి రాంబాబు ను తప్పించిన కారణంగా జాతీయ ఎస్‌టి కమిషన్‌కు 2022 సంవత్సరం జూలై నెల 21న ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ నెల 17న జాతీయ ఎస్‌టి కమిషన్ విచారణ చేపట్టనుందని విచారణకు భవాని భర్త వెంకటేశ్వర రావు , రొడ్డా భవాని న్యాయ పోరాట సమితి కన్వీనర్ బొంతు రమణ హాజరు అవుతున్నారు అని ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ తీగలు తొలగించాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని కట్టుంగ గ్రామంలో పంచాయతీ చెరువు సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు పచ్చని తీగలు అల్లుకుని పూర్తిగా కమ్మేయడంతో తరచూ విద్యుత్ అంత రాయం కలుగుతొంది. దీంతో ఆ గ్రామప్రజలు అవస్థలు పడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోక పోవడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి కరెంట్ బిల్లు కట్టకపోతే వైర్లు కట్ చేసే లైన్ మాన్ సుమారు నెలరోజుల నుంచి ఈ సమస్య ఉన్న పట్టించుకోకపోవడం గమనార్హం. ప్రజా ప్రతినిధులుగాని, విద్యుత్ శాఖ అధికారులు కానీ ఈ విషయం విన్నవించినా వారు పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ట్రాన్సార్మర్ కు అల్లుకున్న తీగలను తొలగించి విద్యుత్ అంతరాయం కలగకడా చూడాలని కోరుకుంటున్నారు.

కట్టుంగ గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్‌కు అల్లుకున్న తీగలు

పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం

డ్వామా పీడీ ఎ. నాగ మహేశ్వరరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో పండ్లతోటల పెంపకానికి ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తోంది. ఆసక్తి కలిగిన సన్న, చిన్నకారు రైతులకు చేయూత నివ్వటం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం నిర్వహణ బాధ్యతలను మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంకు కేటాయించింది. 2025-2026 సంవత్సరంలో పండ్లతోటల ప్రోత్సాహంపై డ్వామా పీడీ ఎం.నాగమహేశ్వరరావు ప్రజాశక్తితో మాట్లాడారు.

2100 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం

జిల్లా పరిధిలో పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి కలిగిన సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం చేయూతను ఇవ్వనుంది. 2025-26 ఆర్ధిక సంవత్సరంలో 2100 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించింది. వివిధ రకాల పండ్లతోటలకు ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తోంది. ఆసక్తి కల్గిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

గత ఏడాది లక్ష్యానికి మించి పండ్ల తోటలు పెంపకం

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా పండ్ల తోటల పెంపకం చేపట్టుటకు జిల్లాలోని అర్హులైన సన్న / చిన్న కారు రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. పూర్తి వివరాలు, తగిన సూచనలు సలహాలు కోసం మండల పరిధిలోని ఉద్యానవన అధికారిని సంప్రదించాలి. గత ఆర్థిక సంవత్సరంలో 500 ఎకరాల్లో పండ్ల తోటలు పెంపకం చేయాలని లక్ష్యంగా కాగా, లక్ష్యాలను మించి తూర్పు గోదావరి జిల్లాలో 643 ఎకరాల్లో లో పండ్ల తోటల పెంపకం చేపట్టాము.

పండ్ల రకాల ఆధారంగా ప్రోత్సాహం

మామిడి, జీడిమామిడి, ఆయిల్ పాం, డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ, బత్తాయి, కొబ్బరి, సపోటా, సీతాఫలం, కోకో వంటి తదితర 26 రకాల పండ్ల తోటల పెంపకానికి అనుమతి

లభించింది. మూడేళ్ల నిర్వహణ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులకు ఉచితంగా చెల్లించనుంది. రైతులకు కల్పించే లబ్ది కింద వివిధ రూపాల్లో లబ్దిదారునకు పండ్ల రకాలను బట్టి ఒక ఎకరానికి మూడేళ్లకు రూ.68,103 నుంచి రూ.2,51,226 వరకూ లబ్ది చేకూరే అవకాశం ఉంది.

ఎప్పటిలోగా దరఖాస్తు చేసుకోవాలి

జూన్ 25వ తేదీ లోపు రైతులు తమ దరఖాస్తులను ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్/ గ్రామ పంచాయితీ కార్యదర్శి, మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలి. అర్హులైన లబ్దిదారులు అందరూ దరఖాస్తు చేసుకుని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా చేపడుతున్న పండ్ల తోటల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ఏడిద సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేగుళ్ల

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - మండపేట

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేట మండలం ఏడిదలో పలు అభివృద్ధి పనులకు ఆదివారం ఎంఎల్ఎ వేగుళ్ల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, చేశారు, పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ,40 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రెయినేజీలను ప్రారంభించారు. ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ.30 లక్షలతో నిర్మించిన 12 సిసి రోడ్లను ప్రారంభించారు. రూ.16 లక్షలతో నిర్మించిన 7 గోకులం షెడ్లను ప్రారంభించారు. అలాగే రూ.30 లక్షలు పంచాయతీ నిధులతో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. వీటితో పాటు రూ.9లక్షలతో చేపట్టనున్న ఇరిగేషన్ డ్రెయిన్ మెయింటైనెన్స్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో గ్రామస్థులు, కూటమి నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్లను ప్రజలు, నాయకులు ఘనంగా సన్మానిం చారు. అనంతరం ఎంఎల్ఎ వేగుళ్ల మాట్లాడుతూ గడిచిన ఐదేళ్ళ నియోజకవర్గం లో కుంటు పడిన అభివృద్ధి పనులు ఇప్పుడు గాడిలో పడుతున్నారన్నారు. ఇది ప్రజల కోసం పని చేసే ప్రజా ప్రభుత్వమన్నారు. ప్రజా అవసరాలను గుర్తించి గ్రామాభివృద్ధికి పాటుపడుతుందన్నారు. తల్లికివందనం పథకం అమలు ద్వారా రాష్ట్ర ప్రజలంతా ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఒకవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం రెండింటికి సమ ప్రాధాన్యతను ఇస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్న ఘనత సిఎం నారా చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణం కోసం రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి - మండపేట

మండపేట మండలం కేశవరం గ్రామం జడ్‌పి హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో వల్లూరు శ్రీవాణి చేస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం 59వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ తొమ్మిది వేల ఓటింగ్ ఉన్న ఊరులో హైస్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మించాలని కోరుతున్నప్పటికీ ఏ ఒక్కరూ కూడా స్పందించడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నేను కూర్చున్న కార్పెట్ పట్టుకపోవడం, నా దీక్ష భంగపరచాలని నాకు కాల్ చేసి భయపెట్టడం విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, ఎన్ని ప్రయత్నాలు చేసినా హైస్కూల్ ప్రహరీ కట్టే వరకు నా దీక్ష విరమించేది లేదని శ్రీవాణి తెలిపారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

రిలే నిరాహార దీక్ష చేస్తున్న శ్రీవాణి

ఉచితంగా కంటి పరీక్షలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పట్టణంలో పాపయ్య సావిడి రామకోవేల వద్ద ఆదివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. జయంతి కంటి వైద్యులు వంకమామిడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి 100 మంది రోగులకు తలనొప్పి, కంటి మసకలు మొదలగు సమస్యలపై కంటి పరీక్షలు నిర్వహించారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన కళ్ళజోళ్ళు అందజేశారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి చుక్కల మందు పంపిణీ చేశారు. కంటి శుక్లాలు ఉన్నవారికి ఆపరేషన్ల నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరంలో జయంతి ఆసుపత్రి బృందం కె.లక్ష్మీశ్రీనివాస్, కె.రాజ్‌కుమార్, వి.మురళీకృష్ణ, పి.సుబ్రహ్మణ్యం, బుద్ధ రాజారావు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 67.27 లక్షల మందికి తల్లికి వందనం పథకం అమలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాష్ట్రంలో 67.27 లక్షల మంది పిల్లలకు తల్లి వందనం పథకం ఇచ్చామని, గత ప్రభుత్వం కేవలం 42 లక్షల మందికి మాత్రమే అమ్మ ఒడి ఇచ్చారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వివరించారు.ఆయన ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం తల్లులు లేని వారికి తండ్రి లేక సంరక్షకుని ఖాతాల్లో ఈ మొత్తం జమ చేశామని వెల్లడించారు. పాఠశాలలు పున:ప్రారంభం రోజునే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు ఇచ్చామన్నారు. పుస్తకాలు, యూనిఫామ్, స్కూల్ బ్యాగ్, బూట్లు, రెండు జతల సాక్షులు సకాలంలో అందించామన్నారు. అలాగే రాష్ట్రంలోని 9,600 ఆదర్శ ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక టీచర్ ను నియమించి విద్యను మరింత చేరువ చేశామన్నారు. సంపద కంటే చదువు గొప్పదిని, సంపదను మనం కాపాడుకోవాలి, కానీ చదువు మనల్ని కాపాడుతుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకానికి, హాస్టళ్లకు సన్న బియ్యం ఇప్పటికే సరఫరా చేశామన్నారు. రాష్ట్ర అభివృద్ధికి పెట్టుబడులపై దృష్టి సారించి ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని తెలిపారు. మహిళలను అన్ని రంగాల్లో బలోపేతం చేసేందుకు సమాన అవకాశాలు, హక్కులు కల్పిస్తున్నామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ కూడా అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలియజేశారు.

చిన్నతరహా వ్యాపారాలకు సహకరిస్తాం

ప్రజాశక్తి - సామర్లకోట

గ్రామాల్లో చిన్న తరహా వ్యాపారాల నిర్వహణకు తమ సహకారం ఉంటుందని టిడిపి నాయకుడు నిమ్మకాయల రంగనాగ్ అన్నారు. ఆదివారం మండలం హుస్సేన్‌పురం గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్య, చిన్న తరహా వ్యాపారం చేసుకునే వారికి ఈ కాంప్లెక్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యాపారస్తులకు షాపుల అద్దెను తక్కువగా ఉండేలాగా ప్రణాళిక తయారు చేయాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చల్ల బుజ్జి, కోట అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - పెద్దాపురం

తమ సమస్యలు పరిష్కారం కోరుతూ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 40వ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరాన్ని ఆదివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తోట సోనీ కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ అధ్యక్షులు సుంకర నాగేశ్వరరావు, సంఘ నాయకులు బాసిన భద్రరావు, కె.వెంకటరమణ, ఆకుల రామకృష్ణ, వాకాడ భాస్కర్, సుంకర సత్తిరాజు, డి.రాజు, పి.శ్రీను, ఎం.భద్రరావు, జి.సతీష్, జి.నాగేశ్వరరావు, మహాపాతిన పాపారావు, అయ్యప్ప స్వామి, సాయి, ఎస్‌కె బషీర్, సోనియా, ప్రశాంత్ పాల్గొన్నారు.

శ్రీశ్రీకి ఘనంగా నివాళి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రొంగల వీర్రాజు అధ్యక్షతన శ్రీశ్రీ వర్ధంతి సభ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ జోష్యుల కృష్ణబాబు పాల్గొని మాట్లాడారు. మహాప్రస్థానంలోని ప్రతిజ్ఞ కవితను ఆలపించి కష్టజీవి పట్ల శ్రీశ్రీకి ఉన్న నిబద్ధతను వివరించారు. తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్ళెత్తిన కూలీలెవరని ప్రశ్నించటమే కాకుండా శ్రీశ్రీ మరో ప్రపంచాన్ని కళ్ళముందు ఆవిష్కరించారని అన్నారు. సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు చల్లా విశ్వనాథం మాట్లాడుతూ కష్ట జీవులకు అండగా కవిత్వాన్ని, కవులను తయారుచేసిన మహాకవి శ్రీ శ్రీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కళాకారులు దారపురెడ్డి సత్యనారాయణ, మహాపాతిన రాంబాబు, దారపురెడ్డి కృష్ణ, బంగారు రాజు, అమృత, నమ్రత, సుబ్రహ్మణ్యం, మాగాపు నాగు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ ర్యాంకర్‌ను అభినందించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - ఏలేశ్వరం

నీట్ ఎంట్రన్స్ విశేష ప్రతిభ కనబరిచిన పెద్దనాపల్లి విద్యార్థి గొల్లపల్లి వైష్ణవిని ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ అభినందించారు. ఆదివారం ఎంఎల్ఎ పెద్దనాపల్లి గ్రామానికి చేరుకుని బాలికను కలిసి అభినందించారు. సాలువ కప్పి సత్కరించారు. గ్రామీణ ప్రాంతం నుంచి వైష్ణవి సాధించిన ఘనతను కొనియాడుతూ మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విద్యా అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. అనంతరం గ్రామంలో తల్లికి వందనం పొందిన కుటుంబాలు ఎంఎల్ఎను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, విద్యార్థుల తల్లిదండ్రులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రయోగాలు చేస్తున్న విద్యార్థులు

సైన్స్ ప్రయోగాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

రాజమహేంద్రవరంకు చెందిన బాలాజీదాస్ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరంలో శిక్షణ పొందిన 10వ తరగతి విద్యార్థులు స్థానిక ఎసిటి సైన్స్ సెంటర్‌ను ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ రసాయన ప్రయోగాలపై అవగాహన కల్పించారు. జంతు ప్రేమికుడు నవీన్ నాని ప్రకృతిలో సర్పాల జీవన విధానం, సర్పాల పట్ల మన ప్రవర్తన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మిషన్ అన్నపూర్ణ సహాయ నిధి వ్యవస్థాపకుడు దేవత రాజేష్‌కుమార్ విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బివికె ట్రస్ట్ సభ్యులు పి.తులసి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్, రాజా, పట్టణ కార్యదర్శి జ్యోతి, సాహితీ, లహరి, కార్తీక్, హేమంత్, సైన్స్ సెంటర్ సహాయకులు కె.సునీత, చిల్డ్రన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రొంగల అరుణ్‌కుమార్, సాయి, మణికంఠ, నాని తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీల ద్వారా టిడిపి బలోపేతం

ప్రజాశక్తి - తాళ్లరేవు

సంస్థాగతంగా టిడిపిని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి గ్రామ కమిటీలు దోహదం చేస్తాయని మాజీ ఎంఎల్ఎ, ఎన్నికల పరిశీలకులు చెల్లి వివేకానంద అన్నారు. మండలంలోని జార్జిపేట, పిల్లంక, గోవలంక గ్రామ నూతన కమిటీల ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణపై కార్యకర్తలకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జార్జిపేట గ్రామ కమిటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కూనపు రెడ్డి కామేశ్వరరావు, పంచికట్ల సత్తిబాబు, ఉపాధ్యక్షులు పలివెల రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పిల్లంక గ్రామ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా భూపతి రాజు బుచ్చిరాజు, వస్తాది హరిబాబు ఎన్నికయ్యారు. గోవలంక గ్రామ అధ్యక్షులుగా మోర్తా లక్ష్మణస్వామి, ప్రధాన కార్యదర్శిగా వడ్డి నరేష్ ఎన్నికయ్యారు. ఎన్నికైన కమిటీ ప్రతినిధులను నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ ఎన్నికలను నాయకులు సాగి బాబ్జిరాజు, వేగేశ్న భాస్కరరాజు, టేకుమూడి లక్ష్మణరావు, ధూళిపూడి వెంకటరమణ, ఉంగరాల వెంకటేశ్వరరావు, నడింపల్లి వినోద్, కట్టా త్రిమూర్తులు, వాడ్రేవు వీరబాబు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ మోపూరి వెంకటేశ్వరరావు, గుత్తుల సూర్యనారాయణ, కడలి శ్రీనివాస్, నడింపల్లి సుబ్బరాజు, మందపల్లి రాంబాబు, చింత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దాత డాక్టర్ చలం

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రభుత్వ పాఠశాలలలో దాతలు అందించే సహకారాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని ప్రముఖ వైద్యులు చెక్కా సింహాచలం అన్నారు. మండలంలోని నీలపల్లి మోకావారి పేట ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఆయన ఆదివారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం చింతలపూడి వీర్రాజు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని ఈ పాఠశాలకు చారిత్రక నేపథ్యం ఉందన్నారు. బ్రిటిష్ కాలం నుంచి ఈ పాఠశాల ఎందరో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిందన్నారు. గ్రామంలో పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎనలేనిదని అన్నారు. దివంగత చెక్క అప్పారావు కుటుంబం గ్రామంలో పాఠశాలల అభివృద్ధికి చేస్తున్న కృషిని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత హెచ్ఎం దంగేటి త్రిమూర్తులు, ఉపాధ్యాయులు రత్నశారద, చెక్క త్రిమూర్తులు, ఇళ్ల సాయిబాబు, బురదకవి నాగమణి, ఎస్ఎంసి ఛైర్మన్ శ్రీదేవి, గంట గోపి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేడు వికలాంగులకు పరికరాల పంపిణీ

ప్రజాశక్తి - కాజులూరు

వికలాంగులకు మంజూరైన పరికరాలను సోమవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ జె.రాంబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 20 మంది వికలాంగులకు ట్రై సైకిళ్లు, వినికిడి పరికరాలు లబ్ధిదారులకు రామచంద్రపురం బైపాస్ రోడ్డులోని విజయ ఫంక్షన్ హాల్‌లో అందజేస్తామని తెలిపారు. ఎంపికైన లబ్ధిదారులు సోమవారంఉదయం 10 గంటలకు నిర్దేశించిన వేదిక వద్దకు హాజరు కావాలని తెలిపారు.

బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి

ప్రజాశక్తి - కాకినాడ

104 ఉద్యోగులకు బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని 104 ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో 104 ఉద్యోగుల జిల్లా సర్వసభ్య సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు కె.శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేట్ల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిశెట్టి త్రిమూర్తులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా అరబిందో సంస్థ 104 ఉద్యోగులకు చెల్లించాల్సిన రెండు నెలల బకాయిలను చెల్లించ కుండా ఉద్యోగులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయి వేతనాలు, ఆర్జిత సెలవుల మొత్తం, గ్రాట్యుటీ ఇప్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం 104 సర్వీసులను నిర్వహిస్తున్న భవ్య హెల్త్ సర్వీస్ ప్రయివేట్ లిమిటెడ్ యాజ మాన్యం ఉద్యోగులకు ప్రతీ నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలోని 104 వాహనాల్లో ఖాళీగా ఉన్న స్థానాల్లో సీనియారిటీ ప్రకారం బదిలీలు చేసి, మిగి లిన స్థానాలకు కొత్త నియామకాలు తక్షణం జరపా లన్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి పాడయి పోయిన వాహనాల స్థానంలో కొత్త వాహనాలు లేదా మరమ్మతులు చేయించాలని కోరారు. భవ్య యాజ మాన్యం ప్రతీ నెల అన్నీ జిల్లాలో గ్రీవెన్స్ మీటింగ్ నిర్వహించి ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. 104 వాహనాల్లో క్షయ పరీక్షలు మంచిది కాదని, ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరావు, జిల్లా కోశాధికారి శ్రీను, డివిజన్ నాయకులు హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లతో కార్మికులకు నష్టం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల్ వల్ల కార్మికులకు నష్టం జరుగుతుందని సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు కెవివి.సత్యనారాయణ, కె.నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఎండపల్లి గ్రామంలో వారు పర్యటించారు. ఎలక్ట్రికల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌కోడ్లతో కార్మిక వర్గం తమ హక్కులను కోల్పోనుందని అన్నారు. ఎన్నో పోరాటలతో సాధించుకున్న హక్కులను కాల రాసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా జులై 9న జరగనున్న దేవవ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనాలన్నారు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యం.. పచ్చని చెట్లకు శాపం..

ప్రజాశక్తి - కాట్రేనికోన

మొక్కలు నాటండి మహాప్రభో అంటుంది ప్రభుత్వం. వేసిన మొక్కలను నరికేస్తాం అంటున్నారు విద్యుత్ శాఖ సిబ్బంది. విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్న మొక్కలను ట్రీ కటింగ్ పేరుతో సంబంధిత శాఖ సిబ్బంది తొలగిస్తుంటారు. వీటివల్ల అప్పుడప్పుడు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుంది అన్న ఉద్దేశంతో వీటిని తొలగిస్తుంటారు. కాట్రేనికోన మండల పరిధిలోని పెనుమల్ల, లక్ష్మి వాడ గ్రామాల్లో గతంలో రూ.వేలు వెచ్చించి డ్వాక్రా మహిళలు పెంచిన వివిధ రకాల చెట్లను శనివారం విద్యుత్ శాఖ సిబ్బంది నిర్దాక్షిణ్యంగా తొలగించారు. వీటివల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకపోయినప్పటికీ తొలగించారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

విద్యుత్ శాఖ అధికారులు నరికివేసిన చెట్లు

ఈ విషయమై కలెక్టర్ గ్రీవెన్స్ సెల్ లో ఫిర్యాదు చేస్తానని గ్రామస్తుడు కుంచె రాజు పేర్కొన్నాడు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, వాదాలకుంట గ్రామ కాపురస్తులు గడా (లేటు) సూర్యనారాయణ గారి కుమారుడు గడా భార్గవ సత్య మణికంఠ అను నేను తెలియజేయునది ఏమనగా, వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో నా తండ్రి గారు పేరున రిజిష్టరీ కాబడిన క్రియ దస్తావేజు **నెం.1308/2007,** మరియు బిల్డర్స్ అగ్రిమెంటు ఫర్ కనస్ట్రక్షన్ ఫ్లాట్ దస్తావేజు **నెం.1310/2007ర్లు** దాఖలా ఆస్థి అనగా జంగారెండ్డిగూడెం గ్రామం తాలూకు **రి.స.నెం.451రు** దాఖలా **చ.గ.675లులో** జాయింటు అనిర్ధిష్టం **చ.గ.45లు** స్థలము ఇందలి మొత్తం స్థలంలో నిర్మించిన గాయత్రి రెసిడెన్సీ అను పేరు గల అపార్టుమెంటులోని ఫస్ట్‌ఫ్లోర్ ఫ్లాట్ నెం.2రు దాఖలా ఒరిజినల్ క్రియ దాస్తావేజులు రెండు **ది.05-06-2025వ** తేదీన గోపాలపురం బస్టాండ్ సమీపంలోని జిరాక్సు షాపు సమీపంలో పోయినవి. సదరు దస్తావేజులు రెండు దొరికి వారు నా యొక్క ఈ క్రింది చిరునామాకు తెలియపర్చవలసినదిగా కోరుచున్నాను.

గడా భార్గవ సత్యమణికంఠ
తండ్రి.లేటు.సూర్యనారాయణ
డోరు నెం.6-49,వాదాలకుంట
గోపాలపురం మండలం
సెల్. 99858 26188

CHANGE OF NAME

I, **MUNGARA SRIDHAR** (New Name) **S/o.VEERASWAMI**, Previously Called **MUNGAR SRIDHAR** (Old Name) resident of D.No.2-157, Vaddila Street, Tyamjampudi Village, Now Changed my name from **MUNGAR SRIDHAR** (Old Name) to **MUNGARA SRIDHAR** (New Name) hence forth I wil be called as **MUNGARA SRIDHAR**(New Name) for all purpose **MUNGARA SRIDHAR** (New Name) **S/o. VEERASWAMI**, PH.86390 55269

In the Court of the 6th Addl. District Judge, Kakinada
Guardian O.P. 32/2025

Between:
Udatha Mariyamma
(in the matter of minors
1) Udatha Jessi Johanna Sri
2) Udatha Jayson Victor Raj
...Petitioner
AND
Nil *...Respondent*

The petitioner filed the above O.P permit the petitioner who is guardian to the minors 1) Udatha Jessi Johanna Sri, 2) Udatha Jayson Victor Raj to sale the 2/4th share of the minors in the petition schedule property for the benefit of the minors and keep the sale price money in FDR till the better property available for purchase and keep the balance in the name of minors till they completes 21 years by utilizing the accrued interest for the benefit of the minors Udatha Jessi Johanna Sri, 2) Udatha Jayson Victor Raj. If anybody is having objections can file the same on the date of adjournment i.e., **5-8-2025 on 10.30 AM** before the Hon'ble Court.

Petition schedule filed by the Petitioner

Kakinada District, Samalkota Mandal, Sarpavaram Sub-Registry, Madhavapatnam Village and Panchayat zeroyit wet land S.No. 2/1A, 3/1A, 2/1C, house site S.No 2/1C to an extent of 48.4 sq.yards is situated within the following boundaries.

EAST: 25' Road. **WEST:** 25' Kaluva gattu. **NORTH:** 17'5" Poramboku land. **SOUTH:** 17'5" others land.

Value of the property Rs. 2,50,000/-

A.V.CH.S.S.MURTHY
KALA NAGESWARA RAO
Advocates, Kakinada
Cell: 9848338335